RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 286 పేజీలు : 7 వెల: రూ : 2 మంగళవారం, 5 - మార్చి 2024

# పాతబస్తీ వాసులకు కాంగ్రెస్ ప్రభుత్వం గుడ్ న్యూస్..

## మెట్రో రైలు పనులకు ఆ రోజే ముహూర్తం



పాతబస్తీలో మెట్రో రైలు రెండో దశ నిర్మాణానికి ముహూర్తం ఖరారైంది. మెట్రో పనులకు మార్చి 8న సీఎం రేవంత్ శంకుస్థాపన చేయనున్నారు. ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5.కిలోమీటర్ల మెట్రో మార్గానికి పనులు మొదలుపెట్టనున్నారు. పూర్తి వివరాలు తెలుసకుందాం పదండి.పాతబస్తీ వాసులకు కాంగ్రెస్ ప్రభుత్వం గుడ్ న్యూస్.. మెట్రో రైలు పనులకు ఆ రోజే ముహూర్తం పాతబస్తీ వాసులకు కాంగ్రెస్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఓల్డ్ సిటీ ప్రజల మెట్రో కళ నెలవేరబోతుంది. పాతబస్తీ మెట్రో రైలు నిర్మాణ పనుల ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. ఈనెల 8న మెట్రో రైలు పనులకు రెండో దశ నిర్మాణానికి ముహూర్తం ఖరారైంది. 8న పాతబస్తీలో రెండో దశకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయబోతున్నారు. ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5.కిలోమీటర్ల మెట్రో మార్గానికి పనులు మొదలుపెట్టనున్నారు. సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ, ఫలక్‌నుమా మధ్య నాలుగు స్టేషన్లతో ఈ కారిడార్ అందుబాటులోకి రాబోతోంది.రెండో దశలో మొత్తం 70 కి.మీ. కొత్త రైలు మార్గాన్ని నిర్మించాలని నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వం.. రూట్‌మ్యాప్‌లను ఖరారు చేసింది. అందులో భాగంగా 5.5 కి.మీ మార్గానికి ఈ నెల 8న సీఎం శంకుస్థాపన చేయనున్నట్లు మెట్రో అధికారులు వెల్లడించారు. కొత్తగా నిర్మించే 5.5 కి.మీ. అందుబాటులోకి వస్తే సికింద్రాబాద్, జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ మీదుగా నేరుగా ఫలక్‌నుమాకు చేరుకోవచ్చు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పాతబస్తీ మెట్రో మార్గంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఖరారు చేసిన డీపీఆర్‌ను రద్దు చేసి, పలు మార్పులు చేసి కొత్త రూట్ మ్యాప్‌ను ఖరారు చేశారు. ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు నిర్మించనున్న ఈ మెట్రో మార్గం నిర్మాణానికి సుమారు రూ. 2000 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు. జూబ్లీ బస్ స్టేషన్ నుంచి ఫలక్‌నుమా వరకు పాతబస్తీ మెట్రో నిర్మాణానికి 2012లోనే ప్రణాళికలు సిద్ధం చేసారు. కానీ, భూ సేకరణ, రోడ్డు విస్తరణ పనులు, నిర్మాణాల కూల్చివేత, ఇతర న్యాయ సంబంధిత కారణాల వల్ల ఈ మెట్రో నిర్మాణాన్ని ఎంజీబీఎస్ వరకే ఆపేశారు. ఎల్‌బీ నగర్ %--% నాగోల్ మధ్య మెట్రో మార్గం నిర్మాణాన్ని పూర్తి చేసి.. నాగోల్ నుంచి ఫలక్‌నుమా వరకు మెట్రో రైళ్ల రాకపోకలకు మార్గం సుగమం చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## అధ్యక్ష రేసులో నిక్కీ హేలీ తొలి విజయం..



అమెరికా అధ్యక్ష ఎన్నికల అభ్యర్థిత్వం కోసం జరుగుతున్న ప్రైమరీల్లో వరుస విజయాలతో దూసుకెళు‌న్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు బ్రేక్ పడింది. ఆదివారం జరిగిన వాషింగ్టన్ డీసీ ప్రైమరీ ఎన్నికల్లో ట్రంప్‌పై భారత సంతతి నాయకురాలు నిక్కీ హేలీ ఘన విజయం సాధించారు. దీంతో రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీ పడుతున్న హేలీకి ఈ ఎన్నికల్లో తొలి విజయం దక్కినట్లైంది.వాషింగ్టన్ డీసీలో ఉన్న 22 వేల ఓట్లలో నిక్కీ హేలీకి 63 శాతం ఓట్లు పోలయ్యాయి. ప్రత్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు 33.2 శాతం ఓట్లు వచ్చాయి. ఇక ఇక్కడ 2020లో జరిగిన ప్రైమరీ ఎన్నికల్లో ప్రస్తుత అధ్యక్షుడు, డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి జో బైడెన్‌కు 92 శాతం ఓట్లు సాధించారు.మరోవైపు ట్రంప్ ప్రైమరీల్లో విజయ పరంపర కొనసాగిస్తున్నారు. శనివారం ఇడాహో, మిస్సోరీ, మిషిగన్‌లో జరిగిన ప్రైమరీలో నిక్కీ హేలీపై ఘన విజయం సాధించారు. దీంతో ఆయనకు మద్దతు పలికే డెలిగేట్ల సంఖ్య 244కు చేరింది. ఆయన ప్రత్యర్థి నిక్కీ హేలీకి 24మంది డెలిగేట్లు మాత్రమే మద్దతిస్తున్నారు. రిపబ్లికన్ పార్టీ తరపున దేశాధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం రావాలంటే, కనీసం 1,215 మంది డెలిగేట్ల మద్దతు అవసరం. వచ్చే మంగళవారం 16 రాష్ట్రాల్లో ఓటింగ్ జరుగుతుంది.

## భక్తులతో కిక్కిరిసిన శ్రీగిరి. పురవీధులు కిటకిట.

శ్రీశైల మహా క్షేత్రంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. వివిధ ప్రాంతాల నుండి భక్తులు వేలాదిగా తరలిరావడంతో సోమవారం క్షేత్ర వచ్చే దారులన్నీ కిక్కిరిసి పోయాయి. బ్రహ్మోత్సవాలకు ఉభయ తెలుగు రాష్ట్రాల యాత్రికులతోపాటు కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తరాది రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులతో పురవీధులు కికిటలాడాయి. భక్తులు తెల్లవారుజామున పుణ్య స్నానాలు చేసుకుని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల దర్శనాలకు బారులు దీరారు. భక్తుల రద్దీ దృష్ట్యా మూడుగంటల సమయంపడుతున్న అలంకార దర్శనాలకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా తగిన ఏర్పాట్లు చేశామని ఈఓ డీ పెద్దిరాజు తెలిపారు.ఆన్‌లైన్ ద్వారా టికెట్లు పొందినవారికి, కాలినడకన శ్రీశైలం చేరుకునే యాత్రికులతోపాటు ఇరుముడి శివస్వాములకు ప్రత్యేక క్యూలైన్ల్ ద్వారా దర్శనం కల్పిస్తున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంవల్ల ఆలయం తెరిచినప్పటి నుండి మూసివేసే వరకు క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు



మంచినీరు, మజ్జిగ అల్పాహారం అందిస్తూ ఉదయం 10 గంటలనుంచి అన్నదాన మహా ప్రసాదం అందుబాటులో ఉంచారు. అలాగే కాలినడక శివస్వాములకు భక్తులకు మార్గమధ్యలో అన్నదానాలు మంచినీటిని అందిస్తున్న స్వచ్ఛంద సంస్థలకు దేవస్థానం వారు వసతులు కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## సంప్రదాయ నృత్యంతో ఆకట్టుకున్న నీతా అంబానీ.



అంబానీ ఇంట పెళ్లి వేడుకలు అంబరాన్నంటాయి. ముకేశ్ అంబానీ %--% నీతా అంబానీ దంపతుల చిన్న కుమారుడు అనంత్ అంబానీ త్వరలో ఓ ఇంటివాడు కాబోతున్న విషయం తెలిసిందే. రాధికా మర్చంట్ ను అనంత్ ఈ ఏడాది జులైలో వివాహం చేసుకోబోతున్నాడు. దీంతో అంబానీ కుటుంబం ముందస్తు పెళ్లి వేడుకలను ఘనంగా నిర్వహించింది. గుజరాత్ రాష్ట్రంలోని జామ్‌నగర్ లో మూడు రోజుల పాటు జరిగిన ఈ వేడుకలు ఆదివారంతో ముగిశాయి.ఈ ప్రీ వెడ్డింగ్ వేడుకలకు బాలీవుడ్, టాలీవుడ్, హాలీవుడ్ సెలబ్రిటీలు, బిలియనీర్స్ తరలివచ్చారు. ఇక ఈ వేడుకల్లో నీతా అంబానీ తన సంప్రదాయ నృత్యంతో అందరినీ ఆకట్టుకున్నారు. అంబానీ ఇంట్లో ఏ వేడుకైనా నీతా అంబానీ ప్రత్యేకంగా పర్ఫామ్ చేస్తుంటుంది. ఇక అనంత్ %--% రాధికల ముందస్తు వివాహ వేడుకల్లో కూడా నీతా అంబానీ సంప్రదాయ నృత్యంతో అతిథులను ఆకట్టుకుంది. రాధిక మర్చంట్‌ను అంబానీ కుటుంబంలోకి ఆహ్వానిస్తూ.. విశ్వంభరి దేవీ స్తోత్రంపై నృత్యం చేసింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

## వైసీపీ తీర్థం పుచ్చుకున్న జెట్టి



చింతలపూడి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: తాడేపల్లి సీఎం కార్యాలయం నందు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్సల్ అధ్యక్షులు జెట్టి.గురునాధరావు, జంగారెడ్డిగూడెం మాజీ జెడ్పిటిసి ముప్పిడి. శ్రీనివాసరావు ఇద్దరు వైయస్సార్ సిపి తీర్థం పుచ్చుకున్నారు. దీంతో మెట్ట ప్రాంతమైన జంగారెడ్డిగూడెం ఏరియాలో వైయస్సార్ సీపీకి మరింత బలం పెరిగినట్లు అయింది. రాబోయే ఎన్నికలలో వైఎస్ఆర్సిపి మెట్ట ప్రాంతంలో మరింత పుంజుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దీనితో చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయ రాజు, ఏలూరు వైఎస్ఆర్సిపి పార్లమెంట్ అభ్యర్థి కారుమూరు. సునీల్ కుమార్ విజయ అవకాశాలు మరింత మెరుగుపడే అవకాశం ఉంది ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా వైయస్సార్ పార్టీ జిల్లా ఇంచార్జ్, ఎమ్మెల్యే ఆళ్ల.నాని, కోస్తా జిల్లాల వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్ రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి పాల్గొన్నారు.

# హైలైట్స్

## ఏపీ విద్యార్థులకు అలర్ట్.. టెన్త్ హాల్ టికెట్లు వచ్చేశాయ్..



ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి పరీక్షల నిర్వహణకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఇంటర్ పరీక్షలు జరుగుతుండగా.. మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45గంటల వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే ఏపీ ఎస్ఎస్‌సీ బోర్డు పరీక్షల హాల్ టికెట్లను సోమవారం ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచింది. మధ్యాహ్నం 12గంటల నుంచి పాఠశాలల లాగిన్‌తో పాటు విద్యార్థులే నేరుగా హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు ఆదివారం తెలిపారు.. విద్యాశాఖ అధికారులు ప్రకటించిన వివరాల ప్రకారం అధికారిక వెబ్‌సైట్ https://www.bse.ap.gov.in/ లో హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చు.హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకొనేందుకు విద్యార్థి పేరు, జిల్లా పేరు, పాఠశాల పేరు, పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేయాల్సి ఉంటుంది.పదో తరగతి హాల్ టికెట్ల కోసం ఇక్కడ క్లిక్ చేయండి. 2023%--%24 విద్యా సంవత్సరానికి గాను 6,23,092 మంది రెగ్యులర్ విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయనున్నారు. వీరిలో 3,17,939 మంది బాలురు, 3,05,153 మంది బాలికలు ఉన్నారు. గతేడాది పదో తరగతి తప్పి మళ్లీ పరీక్ష రాస్తున్నవారు 1,02,528 మంది ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఏడాది మొత్తంగా 7,25,620 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. పదో తరగతి పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 3,473 సెంటర్లను సిద్ధం చేశారు. అంతేకాకుండా 156 ఫ్లయింగ్ స్క్వాడ్స్, 682 సిట్టింగ్ స్క్వాడ్స్‌ను కేటాయించారు.

## ప్రజలకు కనీస సదుపాయాలు కల్పించలేకపోవడం దుదృష్టకరం



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :బాపట్ల టౌన్ లో ఎమ్మెస్సార్ కళ్యాణ మండపంలో రిజిస్ట్రేషన్ ఇల్లు పట్టాల పంపిణీ కార్యక్రమం బాపట్ల ప్రజానీకాన్ని జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఇళ్ల స్థలాలు రిజిస్ట్రేషన్ చేసి మరల పంచడం కోసం కోన రఘుపతి బాపట్ల ఎమ్మెల్యే మరియు స్థానిక అధికారులు నిర్వహించిన కార్యక్రమం కి విచ్చేసిన బాపట్ల ప్రజలకు కనీస సదుపాయాలు కూడా కల్పించలేకపోయింది దీనివల్ల ప్రజలు కూర్చోవడానికి కుర్చీలు లేక, కళ్యాణ మండపం ఎండలో నిలబడాల్సిన పరిస్థితి వచ్చింది. మరికొందరికి నిలబడతానికి స్థలం లేక ప్రజలు ఎంతగానో ఇబ్బంది పడ్డ ప్రజలు . రిజిస్ట్రేషన్ ఇల్లు పట్టాలు పంపిణీ కార్యక్రమం కి ప్రజలను పిలిచి కార్యక్రమానికి వచ్చిన వారికి కనీస సదుపాయాలు కల్పించకపోవడం ప్రభుత్వం మరియు అధికారులు విఫలం

## సదాశివపేట మున్సిపల్ చైర్మన్ గా అపర్ణ



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి వీరేందర్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేట మున్సిపల్ చైర్మన్ గా అపర్ణ పాటిల్ ను సోమవారం ఎన్నుకున్నారు మొత్తం మున్సిపాలిటీలో 26 మంది కౌన్సిలర్లు కు 19 మంది అపర్ణ పటేల్ కు మద్దతు తెలిపారు చైర్మన్ గా ఆమె ప్రమాణ స్వీకారం చేశారు సదాశివపేట పట్టణం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె అర్జున్ రావు

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ తార్నాక :భారతదేశంలోని ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాల్లో పేరెన్నిక గాంచి, తెలంగాణ అస్తిత్వానికి చిరునామాగా నిలిచిన, 106 సంవత్సరాల ఘన చరిత్రగల ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఆర్ట్స్ కళాశాలకు తొలిసారిగా గిరిజన కులానికి చెందిన ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి ప్రిన్సిపాల్ గా నియమించబడడం చారిత్రాత్మక పరిణామమైన సందర్భానఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ గా ప్రొఫెసర్ కె అర్జున్ రావు నియామకం. తార్నాకలోని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రొఫెసర్ గా ప్రొఫెసర్ కే అర్జున్ రావును నియమిస-్తున్నట్లు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి రవీందర్ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలోని వివిధ విభాగాలలో పనిచేసిన అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ , డైరెక్టర్ , గెస్ట్ హౌస్ డైరెక్టర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ , చరిత్ర విభాగంలో హెచ్ ఓ డి , పీజీ కాలేజ్ సికింద్రాబాద్ ప్రిన్సిపాల్ , ఆర్ట్స్ కాలేజ్ డీన్ , ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ గా నియమించినందుకు అభినందనలు తెలిపారు ప్రొఫెసర్ కె అర్జున్ రావు మాట్లాడుతూ నాకెంతో ఇష్టమైన వృత్తిలో కొనసాగుతూ ప్రిన్సిపాల్ గా అవకాశం దక్కినందుకు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ భావితరాలకు ఆదర్శప్రా-యంగా నిలిచే విద్యార్థులను చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.



# శరీర దారుఢ్యానికి కరాటే శిక్షణ అవసరం: కార్పొరేటర్ ఎన్.పవన్ కుమార్





**కరాటేలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బెల్టుల ప్రదానం**

ఎల్బీనగర్, ఫిబ్రవరి :4 , వాస్తవ తెలంగాణ న్యూస్ :మానసిక ప్రశాంతతకు, శరీర ధారోఢ్యానికి కరాటే శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ ఎన్.పవన్ కుమార్ అన్నారు. యొద్ద గోజురియో స్పోర్ట్స్ కరాటే దు ఆర్గనైజేషన్ ఇండియా ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేట డివిజన్ సత్యానగర్ లో కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బ్లాక్ బెల్టుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ ఎన్.పవన్ కుమార్ హాజరై విద్యార్థులకు బెల్టుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఎన్.పవన్ కుమార్ మాట్లాడుతూ చిన్ననాటి నుండే చదువుతో పాటు స్పోర్ట్స్ రంగంలో ప్రతిభ కనపర్చాలని సూచించారు. కరాటే శిక్షణ పొందిన వారికి స్పోర్ట్స్ కోటలో ప్రభుత్వ ఉద్యోగాలను కూడా సాధించవచ్చునని, తాను స్పోర్ట్స్ కోటలో ఉద్యోగం సాధించానని తెలిపారు. కరాటే శిక్షణ ఆత్మరక్షణతో పాటు మానసిక, శరీర దారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. కరాటేలో ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులకు కార్పొరేటర్ ఎన్.పవన్ కుమార్ బ్లాక్ బెల్టులను ప్రదానం చేశారు. అంతకుముందు కార్పొరేటర్ ఎన్.పవన్ కుమార్ ను నిర్వాహకులు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కె.మనేష్ నాయక్, ఆర్.మహేష్, ఎన్.శివకుమార్, రవికుమార్ యాదవ్, శుక్లా, టి.నరేష్, రమణ, రవీందర్ రావు, నాగు, అధిక సంఖ్యలో కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ కి టిక్కెట్ ఖరారు



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సురేష్ షెట్కార్ కి మరోసారి టిక్కెట్టు ఖరారు అయ్యింది.రెండు క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం అదిష్టాన వర్గం జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ టిక్కెట్టు ఖరారు చేశారు.అనంతరం జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ టిక్కెట్టు ఖరారు కావడంతో నారాయణఖేడ్ తో పాటు ఆందోల్, ఎల్లారెడ్డి, కామారెడ్డి, జుక్కల్, బాన్సువాడ, జహీరాబాద్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. తదుపరి జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ గెలవడం ఖాయమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు అంటున్నారు.

# ఆంధ్రప్రదేశ్ ను చెత్త రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దుతాతం.





గూడూరు, వాస్తవ తెలంగాణ :ఆంధ్ర ప్రదేశ్ ను చెత్త రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దేందుకు స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ నిర్విరామంగా క్రుషి చేస్తోందని ఆ కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ,ఎం.డి గంధం చంద్రుడు తెలిపారు.విజయవాడలోని స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ కార్యాలయంలో జరిగిన పాలక మండలి సమావేశంలో వారు పాల్గొని అధికారులు, డైరెక్టర్లతో సుదీర్ఘంగా చర్చించారు.విజయవాడలోని స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ కార్యాలయంలో పాలక మండలి సమావేశం జరిగింది.ఈ సమావేశానికి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ అధ్యక్షత వహించారు ముందుగా కొత్తగా ఎంపికైన మార్కాపురం,పిఠాపురం,బద్వేలు డైరెక్టర్లు ఆమెకు పూల బొకేలు అందజేసి అభినందనలు తెలిపారు.అనంతరం సమావేశంలో పలు అభివృద్ధి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు ఈ సందర్భంగా సంస్ద చైర్ పర్సన్ దేవసేనమ్మ మాట్లాడుతూ... చెత్త రహిత రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ ను ఉంచడమే తమ లక్ష్యమని వివరించారు.అలాగే సంస్ద ఎండి గంధం చంద్రుడు గతేడాది స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ సాధించిన ప్రగతిని వివరించారు.స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా గతేడాదిలో రాష్ట్రానికి నాలుగు జాతీయ అవార్డులు,రాష్ట్రానికి ఒక అవార్డు లభించాయన్నారు. ఆలిండియా క్లీన్ సిటీలో నాలుగవ ర్యాంక్ గ్రేటర్ విశాఖపట్నంకు,విజయవాడకు ఆరో ర్యాంకు, తిరుపతికి ఎనిమిదో ర్యాంకు,గుంటూరుకు ఫాస్ట్ మూవింగ్ సిటీగా రెండో ర్యాంకు,పులివెందులకు క్లీన్ సిటీగాను,నాలుగు పట్టణ స్దానిక సంస్దలు విజయవాడ,తిరుపతి,గుంటూరు ఐదు స్టార్ సర్టిఫికేషన్ లను పొందామని గంధం చంద్రుడు తెలిపారు.ఇలా సాధించిన ప్రగతిని

# అక్రమ అరెస్టులను ఖండించండి

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకే మెస్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ఖమ్మం మిర్చి మార్కెట్ లో జరుగుతున్న దళారీల దోపిడీలను అరికట్టాలని మిర్చి చింతకు 30000 రూపాయల గిట్టుబాటు ధర చెల్లించాలని జండా పాట ప్రకారం మార్కెట్కు వచ్చిన మొత్తం మిర్చిని కొనుగోలు చేయాలని వ్యాపారుల సిండికేట్ దోపిడిని అరికట్టాలని ఎం ఎస్ పి కనీస మద్దతు ధర చట్టం అమలు చేయాలని మార్కెట్కు వచ్చే రైతులకు భోజన వసతి మంచినీటి సౌకర్యం రెస్ట్ రూములు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని అధిక కమిషన్లను అరికట్టాలని రైతుల సమస్యలు పరిష్కరించాలని శాంతియుతంగా ధర్నా చేస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఆవు నూరి మదన్న అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ వి కోటేశ్వరరావు గారు ఎం రాజేంద్రప్రసాద్ బజ్జూరి వెంకటరామిరెడ్డి వై ప్రకాష్ శీలం సుదర్శన్ యం మురళి ఎస్ కే సుభాన్ వై జానకి ఉమామహేశ్వరరావు వి వి రావు తదితరుల



అక్రమ అరెస్టులను ఖండిస్తూ అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ కారేపల్లి మండల కమిటీలు కోయల శ్రీనివాస్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి ఆలయం గురవయ్య బి వీరు కుర్ర శ్రీనివాస్ ఎం రామ్మూర్తి డి రామ్మూర్తి కోమల్ రాంజీ తదితరులం పత్రికాముఖంగా డిమాండ్ చేస్తున్నాం

# రాంరెడ్డి వెంకట్ రెడ్డి కుటుంబానికి సముచిత స్థానం కల్పించాలి

**- తీర్థాలలో కాంగ్రెస్ శ్రేణులు,అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా 8వ వర్ధంతి వేడుకలు**

ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ : తుది శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీతోనే ప్రయాణం చేసిన రాంరెడ్డి వెంకట్ రెడ్డి కుటుంబానికి ప్రజా ప్రభుత్వంలో సముచిత స్థానాన్ని కల్పించాలని పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ యువజన ఉపాధ్యక్షులు భూక్య సురేష్ నాయక్ కోరారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల గ్రామంలో రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి ఎనిమిదో వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రభుత్వ యుపిఎస్ స్కూల్ నందు విద్యార్థులకు స్వీట్లు , పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ...రాంరెడ్డి వెంకటరెడ్డి తో పాటే కుటుంబ సభ్యులు, అన్నదమ్ములు సైతం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూనే ఉన్నారన్నారు. పాలేరు నియోజకవర్గం ఎమ్మెల్యేగానే మృతి చెందిన తర్వాత కూడా పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపులో వారసుడు రాం రెడ్డి శ్రీ చరణ్ రెడ్డి కాంగ్రెస్ జెండా చేత పట్టి పనిచేసినట్లు గుర్తు చేశారు. కావున ప్రభుత్వం గుర్తించి సముచిత స్థానాన్ని కల్పించడం ద్వారా పార్టీకి మరింత బలం చేకూరుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ బోడా వెంకన్న, కాంగ్రెస్ యువజన నాయకులు కందుకూరి వెంకటనారాయణ, కాంగ్రెస్ నాయకులు తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బానోత్ కిరణ్, భానోత్ హరినాథ్ ,మధు ,మాచర్ల సంజయ్ ,మాచర్ల చిన్న ఉపేందర్, శ్రీను, నాగరాజు ,నాగయ్య, భూక్య గంగాధర్, భూక్యా నితిన్, పి. కృష్ణ ,బైరు ఉపేందర్, సంఘని వెంకటేష్, బొర్ర రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# ఉద్యమకారులకు, జర్నలిస్టులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి.



**గిరిజన సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ గుగులోత్ సురేష్ నాయక్.**

తిరుమలాయపాలెం: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు, జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని గిరిజన సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ గుగులోత్ సురేష్ నాయక్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పత్రికా ప్రకటన ద్వార కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాల్లో పాల్గొని తమ జీవితాన్ని నాశనం చేసుకున్నామని కేసులు ఎదుర్కొంటూ ఉద్యమంలో పాల్గొని ఉద్యోగాలు రాక నిరుద్యోగులుగా మిగిలామని త్వరలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ఇందిరమ్మ ఇండ్లను ఉద్యమకారులకు ,జర్నలిస్టులకు మంజూరు చేయాలనీ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి అవకాశాల్ని కల్పించాలని జర్నలిస్టులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసే విధంగా కార్యాచరణ రూపొందించాలని కోరారు.

# గంజాయి స్వాధీనం

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :నల్ల గోండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన రాపోలు రాజు అనే వ్యక్తి దగ్గర చిట్యాల పోలీసులు గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. చిట్యాల ఎస్ఐ సైదాబాబు తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు గ్రామానికి చేరుకుని రాజు ఇంటికి వెళ్లి సోదా చేయగా 60గ్రా. గంజాయి లభించింది. యువకులకు అమ్మడానికి గుర్తు తెలియని వ్యక్తుల నుంచి తాను కొనుగోలు చేసినట్ల నిందితుడు తెలిపాడు.



# మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షెట్కార్

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో సిర్గాపూర్ మండలం పరిధిలో కిసాన్ నాయక్ తండా కి చెందిన మాజీ సర్పంచ్ జగ్గు నాయక్ తండ్రి కిమ నాయక్ మరణించిన విషయం తెలుసుకున్న ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షెట్కార్ సోమవారం వారి ఇంటికి వెళ్ళి మాజీ సర్పంచ్ జగ్గు నాయక్ తండ్రి కిమ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాంరావ్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.



# గుర్రాల శివకుమార్ విజయ వివాహవార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన వినయ్ ధాత్రిక,చంద్రశేఖర్



మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్:మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్, గుర్రాల విజయ శివకుమార్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా మంగళవారం శివకుమార్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు,అనంతరం నిత్యం తన వంతు సేవలను అందిస్తున్న ఆదర్శ దంపతులు, విజయ శివకుమార్, మునుముందు అలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నాము. కార్యక్రమంలో అభినందన్ కుమార్, చంద్రశేఖర్, వినయ్ కుమార్,సౌమ్య రంజన్ దాస్,అక్షయ్ కుమార్, తిగ్గుల కృష్ణరెడ్డి, వెంకట్ యాదవ్, మైపాల్,మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



# పట్టు తప్పితే ప్రందమే పొంచి ఉన్న ప్రమాదం పట్టింపు లేదు

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి: జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలో పస్తాపూర్ చౌరస్తా మలుపు తిప్పె దారిలో పట్టు తప్పితే ప్రమాదమే పొంచి ఉన్న ప్రమాదం పట్టింపు లేదు కంటికి కనిపించిన కానరాని కాలువ రోజుల దాటి మాసం గడుస్తుంది నెలకొన్న ఈ సమస్యకు నిదర్శంగా నిలుస్తుందనే కనిపిస్తున్న కనిపించినట్లుగానే వ్యవహరిస్తున్నా సంబంధిత



# కారు దిగి చెయ్యి తీర్థం పుచ్చుకున్న రామగుండం మేయర్ కార్పొరేటర్

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ మేయర్ మరియు 18 మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు ఈరోజు గాంధీభవన్ లో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నాయకత్వంలో, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బొంతల రాజేష్ అధ్యక్షతన, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ శ్రీ దీపా దాస్ మున్షి, ఐటీ%డ%పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారందరికీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జి శ్రీ దీపా దాస్ మున్షి గారు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.వారితో పాటుగా కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, మాజీ



కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

# తాగుడుకు బానిసై వేదిస్తున్నడని కత్తులతో కొడుకుపై తండ్రి దాడి

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి తాగుడికి బానిసై కుటుంబ సభ్యులను వేధిస్తున్న గొల్ల వంశీ (25) పై కన్న తండ్రి గొల్ల కిష్టయ్య తో పాటు మరో వ్యక్తి ట్రాక్టర్ డ్రైవర్ లక్ష్మయ్య తో కలిసి వంశీ పై కత్తులతో తీవ్రంగా గాయపరిచారు తీవ్ర గాయాలైన వంశీని గ్రామస్తులు వంశీ నీ తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించరు అక్కడి నుండి మెరుగైన వైద్యం కొరకు బోయిన్పల్లి తీసుకెళ్లగా అక్కడినుంచి హైదరాబాదులోని గాంధీ హాస్పిటల్ కి తరలించారు, మూడు నెలల క్రితం కిష్టయ్య భార్య ఆత్మహత్యా చేసుకోగా కొడుకు వంశీ తగుడుకి బానిసయ్యాడనీ భార్య సైతం పుట్టింటికి వెళ్లిపోయింది, దీంతో విసుగిచెందిన తండ్రి కిష్టయ్య



మరో వ్యక్తితో కలిసి కొడుకు పై తీవ్రంగా దాడి కి పాల్పడ్డాడు విషయం తెలుసుకున్న తూప్రాన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శివందం తెలిపారు

# గౌడవెల్లి మల్లన్న జాతరలో ఎమ్మెల్యే మల్లారెడ్డి

**కన్నుల పండువగ మల్లికార్జున స్వామి కళ్యాణం**
**బోనాలు సమర్పించిన భక్తులు**

మేడ్చల్ వాస్తవ తెలంగాణ :భక్తుల కోరికలు తీర్చే గౌడవెల్లి మల్లన్న స్వామిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. సోమవారం మేడ్చల్ మండలం గౌడవెల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ మల్లికార్జునస్వామి జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి మల్లికార్జున స్వామికి యాదవ సంగం నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం కన్నుల పండువగ జరిగింది. అనంతరం అగ్ని గుండాలు, స్వామి వారికి బోనాలు సమర్పించుట వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకున్న మల్లారెడ్డి మాట్లాడుతూ భక్తుల కొంగు బంగారంగా పిలుపుచుకునే మల్లన్న స్వామి జాతరలో పాల్గొనడం చాల సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరు సంతోషంగా ఉండాలని మల్లన్న స్వామిని కోరుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే



మలిపెద్ది సుదీర్ రెడ్డి, గౌడవెల్లి మాజీ సర్పంచ్ లు సురేందర్ ముదిరాజ్, జగన్ రెడ్డి, నాయకులు తోటకూర జంగయ్య యాదవ్, దయానంద్ యాదవ్, మద్దుల శ్రీనివాస్ రెడ్డి, గోమారం రమణారెడ్డి, రాజగోపాల్ రెడ్డి, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ముదురుతున్న ఎండలు

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లాలో ఎండలు రోజురోజుకీ ముదురుతుండటంతో ప్రజలు బయటికి రావడానికి జెంకుతున్నారు. మధ్యాహ్న సమయంలో రహదారులు నిర్మానుషంగా మారుతున్నాయి ఏప్రిల్ మే నెలలో ఎండలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రజలు ఎండాకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు ఉష్ణోగ్రతలు టెంపరేచర్ ఆయా జిల్లాల్లో సాధనకంటే అధికంగా రికార్డు అవుతున్నాయని ఎండలు తీవ్రంగా కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.



# మంగంపేట హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:జిన్నారం మండలం మంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2010 -11 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. షేర్ ఖాన్ పల్లి సమీపంలో పలుగు పోచమ్మ తల్లి ఆలయం వద్ద జరిగిన సమావేశంలో నాటి విశేషాలను పూర్వ విద్యార్థులు ఒకరితో ఒకరు పంచుకొని ఆనందంగా గడిపారు. పాఠాలు బోధించిన ఉపాధ్యా యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజావాణి కార్యక్రమానికి అశేష స్పందన

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో వివిధ రకాల సమస్యలతో పది సంవత్సరాల నుంచి బాధపడుతున్న రైతులు విద్యార్థులు అందాకారులు హ్యాండ్ వారి సమస్యలను ఇంతవరకు వికలాంగులకు ఏమీ చేయలేని పరిస్థితిలో కలెక్టర్ ఆఫీసు ప్రజావాణి కార్యక్రమంలోనికి వచ్చి అప్లికేషన్లు పెట్టుకున్నారు. ఇట్టి సందర్భంలో ధరణి యొక్క సమస్యలే ఎక్కువ ఉన్నాయని తెలిపారు మిగతా సమస్యలు సానుకూలంగా పరిష్కారం అవుతాయని తెలిపారు. ధరణి సమస్యలు కూడా తొమ్మిదో తారీఖు నుంచి పది రోజులపాటు ప్రతి విలేజ్లో మీటింగ్లు పెట్టి పరీక్ష ఇస్తామని డిప్యూటీ కలెక్టర్ చంద్రశేఖర్



తెలిపారు.

# రామగుండం పోలీస్ కమీషనరేట్

**ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు,రౌడి షీటర్స్,సస్పెక్ట్ షీటర్స్ సత్ప్రవర్తనతో మెలగాలి.నేర ప్రవర్తన మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవు**

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.(ఐజి) ఆదేశాల మేరకు డిసిపి పెద్దపల్లి చేతన ఐపిఎస్.పర్యవేక్షణలో ఏసిపి గోదావరిఖని ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గోదావరిఖని వన్ టౌన్ ఆధ్వర్యంలో రౌడీషీటర్లకు మరియు సస్పెక్ట్ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.ఏసీపీ వారి జీవన విధానంతో పాటు, ప్రస్తుత వారి కుటుంబం స్థితిగతులను గురించి అడిగి తెలుసుకుని, గతంలో పలు కేసుల్లో నిందితులుగా ఉన్న వారు నేర ప్రవృత్తిని వీడి మంచి ప్రవర్తనతో జీవించాలన్నారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, శాంతి భద్రతలకు మరియు ప్రజల స్వేచ్ఛ, హక్కులకు భంగం కలిగిస్తూ వారిపై దాడులకు పాల్పడితే సహించేది లేదని, తీరు మారకపోతే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, షీటర్లపై పిడి యాక్ట్ పెట్టేందుకు సైతం వెనకాడమన్నారు. ప్రతి 6 నెలలకు ఒక్కసారి చెడు ప్రవర్తన కలిగిన వారిని బైన్డోవర్ చేయడం వలన వారిపై పోలీస్ నిఘా ఉంటుంది కాబట్టి వారి కదలికలు మరియు ప్రవర్తన గురించిన విషయాలు తెలుసుకోవడం జరుగుతుంది. బైండొవర్ కాలంలో ఏదైనా నేరం కు పాల్పడినట్లు అయితే జరిమానా తో పాటు గా జైలు శిక్ష కూడా పడడం జరుగుతుంది లేదా 2 లక్షల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుంది.గోదావరిఖని ఒకటో పట్టణ ప్రాంత పరిధిలో గల రౌడీషీటర్లు ప్రతినెల 1వ తారీఖు మరియు 16వ తారీఖు లోపల పోలీస్ స్టేషన్ కు తప్పనిసరి హాజరు కావాలి.ఎవరైనా గాని క్రిమినల్ కేసులో గాని భూ వివాదాలలో గాని సివిల్ కేసు లో తలదుర్చినట్లయితే వారి మీద చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయబడును.ఎవరు మీదనైతే రౌడీ షీటర్స్



కానీ ఉంటాయో వారు భవిష్యత్తులో సత్ప్రవర్తన కలిగి ఉండి ఎటువంటి వివాదాల గాని ఎటువంటి కేసులలో గాని లేకపోతే వారి మీద గల సీట్లను తీసివేయుటకు ఆస్కారం ఉంటుంది కొందరు రౌడీషీటర్స్ మరియు సస్పెక్ట్ షీటర్లు వారికి తెలియకుండానే కొన్ని తీవ్రమైన నేరాలలో పాల్గొనడం జరుగుతుంది దాంతో వారి యొక్క కుటుంబ సభ్యులు భార్య పిల్లలు తీవ్రమైన బాధను అనుభవించుచున్నారు కావున ఎటువంటి క్షణికావేశంలో గానీ ప్రలోభాలకు లోనై గాని కేసులలో మరియు నేరాలలో పాలుపంచుకోకండి అని తెలియజేయడం జరిగింది ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో మెలగాలి, చట్టవిరుద్ధంగా పని చేసే వారి పట్ల చాలా కఠినంగా వ్యవహరిస్తామని, సమాజానికి హాని కలిగించే విధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో జిడికె-1టి.సిఐ ఇంద్రసేనారెడ్డి, సిఐ-2 రవీందర్ ఎస్ ఎల్ ఎస్ సమ్మయ్య, సుగుణాకర్ మరియు క్రైమ్ టీం సిబ్బంది ఫిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గా పరిటాల

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు: గా కప్పల రవి అలియాస్ పరిటాల రవి ని ఎంపిక చేసినట్లు రాష్ట్ర ప్రధాన కార్యాలయం ఇంఛార్జి ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షులు తాడూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్మితమౌతున్న బీసీ ఐక్యత, సమస్యల పట్ల పోరాడే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు మరియు భువనగిరి పార్లమెంటు ఇంఛార్జి గా పరిటాల రవి నియమిస్తూ నియామక ఉత్తర్వులు జారీ చేశారని, ఆదివారం రామన్నపేట పరిటాల ఎస్టేట్ లో జరిగే రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం లో రాష్ట్ర అధ్యక్షులు నియామకం పత్రం అందజేశారు. అనంతరం పరిటాల రవి కుమార్ గౌడ్ మాట్లాడుతూ బిసి కులాల అభ్యున్నతి, వారి సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తూ ముందుకు సాగుతానని, నియామకానికి సహకరించిన ప్రతి ఒక్క సభ్యునికి ధన్యవాదాలు తెలియజేశారు.



# పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

వాస్తవ తెలంగాణ న్యూస్ :ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఈరోజు పండితాపురం ప్రైమరీ స్కూల్లో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ చిన్నారికి పోలియో చుక్కలు వేసిప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరకు పల్స్ పోలియో చుక్కలువేయించాలని, ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి దేశంలో సంపూర్ణపోలియో నిర్మూలన కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా పిలుపునిచ్చారు అంగన్వాడి సెంటర్లకు, ఈరోజు ఏర్పాటు చేసిన కేంద్రాల్లో పోలియో చుక్కలు వేయించలేనివారు రేపటి నుండి అప్పుడే పుట్టిన పిల్లల నుండి ఐదేళ్లలో పిల్లలకు ఇంటింటికి వచ్చి పోలియో కార్యకర్తలు పోలియో చుక్కలు వేస్తారని, ప్రయాణములలో ఉన్నవాళ్లు రైల్వే స్టేషన్లలో



బస్టాండ్ లో ఈ కార్యక్రమం జరుగుతుందని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పీ ఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, నాగరాజు,బానోత్ అంజలి, ఆశ వర్కర్స్ మంగతాయి, రత్న, ఆరోగ్యం, కమల,బత్తుల మంగమ్మ, గోకర ముత్తమ్మ,కవిత తదితరులు పాల్గొన్నారు

# హొతి (కె) బాలికల రెసిడెన్సియల్ జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు







సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలో . నెల 8న నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పునస్కరించుకుని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ వారి ఆధ్వర్యంలో హొతి (కె) బాలికల రెసిడెన్సియల్ జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ శ్రీ సూరి కృష్ణ నిర్వహించి విద్యార్థులకు మహిళల భద్రత, మహిళల హక్కులు, మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ మహిళలు పురుషులకు ధీటుగా అన్నిరంగాల్లో రాణించాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఎంతయినా ఉన్నదని తెలియజేసారు. విద్యార్థినిలు చదువుపై శ్రద్ధ వహించి ఉన్నత లక్షాలను అధిరోహించాలని, ఆర్థికంగా నిలబడాలని సూచించారు. కార్యక్రమంలో పోక్సో చట్టం, సమాచార హక్కు చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనెల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేసా-రు. బాల్య వివాహా బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే పాఠశాల ప్రధానోపాధ్యాయులకు గాని, స్థానిక తహసీల్దార్ లేదా స్థానిక పోలీస్ అధికారికి లేదా మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో గాని లేదా 1098 కి ఫోన్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యాంగా ఉంచబడతాయని తెలియజేసారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బార్ వైస్ ప్రెసిడెంట్ మానెన్న , సీనియర్ న్యాయవాదులు పాండురంగా రెడ్డి లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు, కళాశాల ప్రధానోపాధ్యాయులు విజయ అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ మంజూరు కాలేదని ఫిర్యాదు

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : గత 20 సంవత్సరాలుగా తాను జర్నలిస్టుగా పనిచేస్తున్నప్పటికీ తనకు అక్రిటేషన్ జిల్లా కలెక్టర్ కి సోమవారం స్పందన కార్యక్రమంలో జి. నాగేశ్వరరావుఫిర్యాదు చేశారు.2011-2012 సంవత్సరంలో కూడా తనకు అక్రిడేషన్ మంజూరు అయినదని కూడా ఆయన పేర్కొన్నారు. 2023 నవంబర్ లో ఫ్రీ లాన్స్ జర్నలిస్టుగా అక్రిడేషన్ మంజూరు కొరకు దరఖాస్తు చేశానని కనుక తనకు అక్రిడేషన్ వెంటనే మంజూరు చేయించాలని కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో నాగేశ్వ-రరావు కోరారు.



# రేపు ఆత్మకూరులో శిక్షణ

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఆత్మకూరు రెవెన్యూ కార్యాలయం ఆవరణంలో ఉదయగిరి మండల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఉదయగిరి ఎంపీడీవో ఈశ్వరమ్మ తెలిపారు ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలాలలోని 17 పంచాయతీల కు విడుదలైన నిధులు నిర్వహణ వినియోగం పలు అంశాలపై ఉదయం 9 గంటల నుంచి ఒంటి గంట వరకు శిక్షణ జరుగుతుందని ఎంపీడీవో ఈశ్వరమ్మ తెలిపారు






# ఉదయగిరిలో ఇంటర్ పరీక్షలకు పదిమంది గైర్హాజరు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి అల్లూరి రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం జరిగిన ప్రథమ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్షకు పదిమంది గైరహాసరైనట్లు పరీక్షలు నిర్వహించిన అధికారులు రమణ కమలహాసన్ తెలిపారు ఈ పరీక్షలకు మొత్తం 338 మంది హాజరు కావాల్సి ఉండగా 328 మంది హాజరయ్యారు అన్నారు పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించారు పరీక్ష కేంద్రం వద్ద ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి 144 సెక్షన్ విధించారు

# ముగుస్తున్న గడువు ధ్రువ పత్రాలకోసం ఎదురుచూపులు

ఉదయగిరి మార్చి 4 వాస్తవ తెలంగాణ ప్రతినిధి :గ్రూప్ వన్ దరఖాస్తు కూ గడవుముగుస్తున్నా ధ్రువీకరణ పత్రాల కోసం అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు ఎదురుచూపులు తప్పటం లేదు. గ్రామ సచివాలయం లో అన్ని పనులు జరుగుతాయని ప్రభుత్వం ఒక వైపు చెపుతుంది. కానీ సచివాలయం లో ఓ బి సి ధ్రువీకరణ కోసం వారం రోజుల క్రితం దరఖాస్తు చేసుకున్నా కూడా మండల కేంద్రాలకు వచ్చి తాసిల్దార్ కార్యాలయం ముందు ఎదురు చూడక తప్పటం లేదు. జిల్లా లోని అన్ని మండలాల్లో, గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. సాధారణంగా సచివాలయం లో దరఖాస్తు చరసుకున్న వెంటనే సంబందించిన వి ఆర్ ఓ దగ్గరికి వివరాలు పంపించి విచారణ అయిన వెంటనే తాసిల్దార్ లాగిన్ కు పంపించాలి. తాసిల్దార్ కార్యాలయం లో ధ్రువీకరణ పత్రం నమోదు కాగానే సచివాలయం సిబ్బంది వాలంటరీ ద్వారా దరఖాస్తు దారుడి ఇంటికీ చేరాలి. కానీ గ్రామ సచివాలయం లో మాత్రం మేము తాసిల్దార్ లాగిన్ కి పంపేసాం మీరు వెళ్లి చేయించుకోండి అని చెప్పటం తో ఆయా మండల తాసిల్దార్ కార్యాలయాల ముందు గ్రూప్ వన్ అభ్యర్థులు ఎదురు చూస్తున్నారు. గడువు మంగళవారం తో ముగుస్తుందని తెలిసినా కూడా సచివాలయం సిబ్బంది చేసిన నిర్లక్ష్యం అభ్యర్థులకు శాపంగా మారిపోయింది. ఓ బి సి ధ్రువీకరణ పత్రాలు సోమవారం రాత్రికి అందకపోతే ఎంతో మంది అభ్యర్థులు నష్టపోవలసిన పరిస్థితులు ఏర్పడతాయి.గ్రామీణ ప్రజలు డబ్బులు ఖర్చుపెట్టుకొని, ఒక రోజు కూలీ పని ఒదులు కోని మండల కేంద్రల చుట్టూ తిరగ కుండా ప్రభుత్వం సచివాలయం వ్యవస్థ తీసుకొని వస్తే సిబ్బంది పనితీరు మాత్రం గ్రామీణ ప్రజలను ఇబ్బంది కలిగిస్తుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అంగన్వాడీలకు పలు వస్తు సామాగ్రి అందజేత

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మెయిన్ 173, మినీ 35 అంగన్వాడీ కేంద్రాలకు ఉపయోగపడే పలు రకాల వస్తు సామాగ్రి సోమవారం అందజేసినట్లు కార్యాలయ సిబ్బంది తెలిపారు. సిబ్బంది మాట్లాడుతూ.. ప్రతి ఏడాది నాలుగు విడతలుగా కేంద్రాలకు అవసరమైన చీపుర్లు, చాపలు, బకెట్లు, ఫినాయిల్, పోషణ బ్యాగులు, పలు రికార్డులు ప్రభుత్వం ద్వారా అందజేస్తున్నామన్నారు.



# బలమైన అభ్యర్థి కోసం ఎదురుచూస్తున్నాం : ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

**ప్రజలు పనిచేసేవారినే ఎన్నుకుంటారు**
**తాతిరెడ్డిపల్లి, పుట్టువారిపల్లి, రాజవోలు గ్రామాలలో విజం-యాభవయాత్ర**
**అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మేకపాటి**
**బాధిత కుటుంబానికి స్వంత నిధులు అందచేసిన ఎమ్మెల్యే**

ఏ ఎస్ పేట (వాస్తవ తెలంగాణ ప్రతినిధి హరికృష్ణ) రానున్న ఎన్నికల్లో ఆత్మకూరు నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ తరపున తాను పోటి చేస్తున్నానని, నాకు ప్రత్యర్థిగా ఎవరైన బలమైన అభ్యర్థిగా రావాలని ఎదురుచూస్తున్నామని, సంవత్సరం రోజుల నుంచి చెబుతున్నారే కానీ ఎవరూ అభ్యర్థిగా మాత్రం కనిపించడం లేదంటూ ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నిర్వహిస్తున్న విజయీభవయాత్రను సోమవారం ఏఎస్ పేట మండలం తాతిరెడ్డిపల్లి, పుట్టువారిపల్లి, రాజవోలు గ్రామాలలో నిర్వహించారు. ఆయా గ్రామాలకు విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక మహిళలు కర్పూరహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దర్గాలు, దేవాలయాల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రత్యేక పూజలునిర్వహించారు. అనంతరం ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలందరికి సంక్షేమాన్ని అందించారని, అలాంటి సంక్షేమ పాలన కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ వైఎస్సార్సీపీ గుర్తు ఫ్యాన్ కు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. రాజవోలు పంచాయతీ పరిధిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రూ.9.14 కోట్లు సంక్షేమాభివృద్ధి కోసం అందచేశారని వివరించారు. అంతేకాక గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా అభివృద్ధి పనులకు రూ.14 లక్షలు అందచేయడం జరిగిందని అన్నారు. పేదవారి స్వంతింటిని కలను నిజం చేసేందుకు జగనన్న లే అవుట్ ల ద్వారా రూ.43.20 లక్షలను ఖర్చు చేసామని, స్వంత స్థలం కలిగిన వారికి రూ.3.60 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు వివరించారు.ముఖ్యంగా జగనన్న రెవెన్యూ వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల ఫలితంగా రాజవోలు పంచాయతీ పరిధిలో 99 మంది రైతుల సమస్యలు పరిష్కరించగలిగామని అన్నారు. ఇందులో చుక్కల భూముల సమస్యలు 62 ఎకరాలు ఉంటే నోషనల్ ఖాతాల సమస్యలు పరిష్కారం కావడంతో 225.75 ఎకరాల్లో భూ సమస్యలు పరిష్కారమైనట్లు వివరించారు. వైఎస్సార్ జలకళ పథకం ద్వారా 14 బోర్లు మంజూరు అయ్యాయని, అన్నారు. ఇప్పటి వరకు గ్రామస్తులు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించామని, రాబోయే రోజుల్లో ప్రజలు కోరిన మౌళిక సదుపాయాల కల్పనతో పాటు ఓవర్ హెడ్ నిర్మాణం, శ్మశానానికి దారి ఏర్పాటు అన్ని పనులు పూర్తి చేస్తామని అన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ విజయీభవయాత్రలో భాగంగా గత ఐదు సంవత్సరాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమాన్ని వివరిస్తూ, రానున్న రోజుల్లో ప్రజలకు ఏం చేస్తామో తెలియచేస్తూ



కొనసాగిస్తున్నామని అన్నారు.ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీ అభ్యర్థిగా గత సంవత్సరం రోజులుగా మీడియా వారే చెబుతున్నారని, ఇంకా ఎవరూ వస్తారో ఆ పార్టీ వారే నిర్ణయించుకోలేదన్న విషయం తెలుస్తుందన్నారు. ఎవరు వచ్చినా భయపడేది లేదని, ప్రజలందరి ఆశీర్వాదంతో తప్పక విజయం సాధిస్తామని పేర్కొన్నారు.ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించే వారికే ఓటు వేస్తారే తప్పా చుట్టపుచూపుగా నియోజకవర్గాన్ని పలకరించే వారికి ఓట్లు వేయరని, తాను సైతం బలమైన అభ్యర్థి కోసం చూస్తున్నానని, ఎవరు ప్రత్యర్థిగా వచ్చి ధీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అనంతరం రాజవోలులో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లీనిక్ భవనాలను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రారంభోత్సవం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థలన్నింటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విజయీభవయాత్రలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు ఇటివల భర్తను కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వల్లెపు రాధమ్మ కుటుంబ పరిస్థితిని వివరించారు. దీంతో స్వయంగా ఎమ్మెల్యే మేకపాటి వారి నివాసానికి చేరుకుని ఆమె భర్త రవీంద్ర మృతికి గల కారణాలను తెలుసుకున్నారు. ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలుసుకుని తన స్వంత నిధులు రూ.50వేలు అందచేసి పిల్లలను బాగా చదివించాలని, తామంతా తోడుగా నిలుస్తామని ఆ కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పేట మండల నాయకులు జడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ మండల వైసీపీ నాయకులు మండల సచివాలయాల కన్వీనర్ పులిమి రమేష్ రెడ్డి మండల కోఆప్షన్ సభ్యులు సందాని భాష రాజోలు సొసైటీ చైర్మన్ ప్రభాకర్ మాజీ రాజోలు సొసైటీ చైర్మన్ నరసింహారెడ్డి రాజవోలు వైసీపీ నాయకుడు సర్పంచ్ నరసయ్య ఏఎస్ పేట సర్పంచ్ భర్త జిలాని భాష పెద్ద అబ్బి పురం వైసిపి నాయకుడు సురా శ్రీనివాసులురెడ్డి ఇంకా మండలంలోని అనేక గ్రామాల వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు

# ఆత్మకూరు జిల్లా ఆస్పత్రిలో రోగులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టండి కలెక్టర్.

నెల్లూరు, మార్చి 4 : (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్): ఆత్మకూరు జిల్లా ఆస్పత్రిలో రోగులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అవసరమైన అన్ని చర్యలు సకాలంలో చేపట్టాలని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ అధికారులకు సూచించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ వారి చాంబర్లో ఆత్మకూరు జిల్లా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పత్రి అభివృద్ధికి సంబంధించి చేపట్టాల్సిన పనులను గుర్తించి సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఆస్పత్రి నిర్వహణకు అవ-సరమైన ఏసీలు, వాషింగ్ మిషన్, ప్రొజెక్టర్ మొదలైన పరికరాలను దాతల సహకారంతో సమకూర్చుకోవాలని సూచించారు. ఆస్పత్రిలో సైనేజ్ బోర్డుల ఏర్పాటు, ఫర్నిచర్, మరుగుదొడ్ల రిపేర్లు, తలుపుల ఏర్పాటు, ప్లంబింగ్ ఇతర అవసరమైన పనులను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని చర్యలను సకాలంలో చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ పెంచలయ్య, డి సి హెచ్ ఎస్



రమేష్ నాథ్, సూపరింటెండెంట్ శేషారత్నం, ఆర్ ఎం ఓ ఉషా సుందరి, ఏపీ ఎంఎస్ఐడీసీ ఈ ఈ సుధాకర్ గౌడ్, డిఈ సాంబశివరావు, నర్సింగ్ సూపరింటెండెంట్ కృష్ణకుమారి, ఏవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కనీసం మద్దతు ధరతో వేరుశనగ సేకరణకు

**నేటి నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం**
**- రైతులు సీఎం యాప్ లో నమోదు చేసుకోవాలి.**
**- జిల్లా కలెక్టర్ హరి నారాయణన్.**

నెల్లూరు, మార్చి 4 :(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :జిల్లావ్యాప్తంగా నేటి నుంచి వేరుశనగ సేకరణకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ వారి చాంబర్లో కొనుగోలు కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 4273 ఎకరాల్లో వేరుశనగ పంటను రైతులు సాగు చేసి ఉన్నారని, ప్రభుత్వం వారి నాణ్యత ప్రమాణాలు మేరకు ఒక క్వింటాకు రూ.6377 కనీస మద్దతు ధరగా ప్రకటించినట్లు తెలిపారు. ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలో వేరుశనగ పంట మార్కెట్ ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువ ఉన్నచో మార్క్ ఫెడ్ ద్వారా వేరుశనగ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. వేరుశనగ రైతులందరూ నేటి నుంచి ఈనెల 25 వరకు సీఎం యాప్ లో గాని,



రైతు భరోసా కేంద్రాలను సంప్రదించి గాని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో మార్క్ ఫెడ్ డిఎం పవన్ కుమార్, డిఆర్ డిఎ పి డి సాంబ శివారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, డి సి ఓ సుధా భారతి తదితరులు పాల్గొన్నారు.

# బలమైన అభ్యర్థి కోసం ఎదురుచూస్తున్నాం :ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

ఆత్మకూరు(వాస్తవ తెలంగాణ ప్రతినిది) :రానున్న ఎన్నికల్లో ఆత్మకూరు నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ తరపున తాను పోటి చేస్తున్నానని, నాకు ప్రత్యర్థిగా ఎవరైన బలమైన అభ్యర్థిగా రావాలని ఎదురుచూ-స్తున్నామని, సంవత్సరం రోజుల నుంచి చెబుతున్నారే కానీ ఎవరూ అభ్యర్థిగా మాత్రం కనిపించడం లేదంటూ ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నిర్వహిస్తున్న విజయీభవయాత్రను సోమవారం ఏఎస్ పేట మండలం తాతిరెడ్డిపల్లి, పుట్టువారిపల్లి, రాజవోలు గ్రామాలలో నిర్వహించారు. ఆయా గ్రామాలకు విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక మహిళలు కర్పూరహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దర్గాలు, దేవాలయాల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రత్యేక పూజలునిర్వహించారు.అనంతరం ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలందరికి సంక్షేమాన్ని అందించారని, అలాంటి సంక్షేమ పాలన కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ వైఎస్సార్సీపీ గుర్తు ఫ్యాన్ కు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. రాజవోలు పంచాయతీ పరిధిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రూ.9.14 కోట్లు సంక్షేమాభివృద్ధి కోసం అందచేశారని వివరించారు. అంతేకాక గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా అభివృద్ధి పనులకు రూ.14 లక్షలు అందచేయడం జరిగిందని అన్నారు. పేదవారి స్వంతింటిని కలను నిజం చేసేందుకు జగనన్న లే అవుట్ ల ద్వారా రూ.43.20 లక్షలను ఖర్చు చేసామని, స్వంత స్థలం కలిగిన వారికి రూ.3.60 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు వివరించారు.ముఖ్యంగా జగనన్న రెవెన్యూ వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల ఫలితంగా రాజవోలు పంచాయతీ పరిధిలో 99 మంది రైతుల సమస్యలు పరిష్కరించగలిగామని అన్నారు. ఇందులో చుక్కల భూముల సమస్యలు 62 ఎకరాలు ఉంటే నోషనల్ ఖాతాల సమస్యలు పరిష్కారం కావడంతో 225.75 ఎకరాల్లో భూ సమస్యలు పరిష్కారమైనట్లు వివరించారు. వైఎస్సార్ జలకళ పథకం ద్వారా 14 బోర్లు మంజూరు అయ్యాయని, అన్నారు. ఇప్పటి వరకు గ్రామస్తులు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించామని, రాబోయే రోజుల్లో ప్రజలు కోరిన మౌళిక సదుపాయాల కల్పనతో పాటు ఓవర్ హెడ్ నిర్మాణం, శ్మశానానికి దారి ఏర్పాటు అన్ని పనులు పూర్తి చేస్తామని అన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ విజయీభవయాత్రలో భాగంగా గత ఐదు సంవత్సరాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమాన్ని



వివరిస్తూ, రానున్న రోజుల్లో ప్రజలకు ఏం చేస్తామో తెలియచేస్తూ కొనసాగిస్తున్నామని అన్నారు.ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీ అభ్యర్థిగా గత సంవత్సరం రోజులుగా మీడియా వారే చెబుతున్నారని, ఇంకా ఎవరూ వస్తారో ఆ పార్టీ వారే నిర్ణయించుకోలేదన్న విషయం తెలుస్తుందన్నారు. ఎవరు వచ్చినా భయపడేది లేదని, ప్రజలందరి ఆశీర్వాదంతో తప్పక విజయం సాధిస్తామని పేర్కొన్నారు.ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించే వారికే ఓటు వేస్తారే తప్పా చుట్టపుచూపుగా నియోజకవర్గాన్ని పలకరించే వారికి ఓట్లు వేయరని, తాను సైతం బలమైన అభ్యర్థి కోసం చూస్తున్నానని, ఎవరు ప్రత్యర్థిగా వచ్చి ధీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.అనంతరం రాజవోలులో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లీనిక్ భవనాలను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రారంభోత్సవం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థలన్నింటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాధిత కుటుంబానికి రూ.50వేలు స్వంత నిధులు అందచేత విజయీభవయాత్రలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు ఇటివల భర్తను కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వల్లెపు రాధమ్మ కుటుంబ పరిస్థితిని వివరించారు. దీంతో స్వయంగా ఎమ్మెల్యే మేకపాటి వారి నివాసానికి చేరుకుని ఆమె భర్త రవీంద్ర మృతికి గల కారణాలను తెలుసుకున్నారు. ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలుసుకుని తన స్వంత నిధులు రూ.50వేలు అందచేసి పిల్లలను బాగా చదివించాలని, తామంతా తోడుగా నిలుస్తామని ఆ కుటుంబానికి భరోసా కల్పించారు.

# ఉదయగిరి ఏపీపీ ప్రతిభకు ప్రశంస

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి జూనియర్ సివిల్ కోర్టులో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏపీసి సుకన్యకు అరుదైన గౌరవం లభించింది విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసినందుకు గుంటూరులో జరిగిన ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాష్ట్రస్థాయి కాన్ఫరెన్స్ సదస్సులో ప్రశంసా పత్రం అందజేశారు స్థానిక కోర్టు సిబ్బంది కానిస్టేబుల్స్ ఆమెకు అభినందనలు తెలిపారు



# ఉదయగిరిలో ఆరు కొత్త పాలసీలు



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :భారతీయ జీవిత బీమా సంస్థ ఆధ్వర్యంలో ఈ ఆర్థిక సంవత్సరానికి వినియోగదారుల సౌకర్యార్థం ఆరు కొత్త పాలసీలను ప్రవేశపెట్టిందని సీనియర్ డివిజనల్ మేనేజర్ ఆర్ కె రవికుమార్ తెలిపారు ఉదయగిరి పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వృద్ధులు చిన్నారులను దృష్టిలో ఉంచుకొని నూతన పాలసీలు ప్రవేశ పెట్టమని చెప్పారు

# టంగుటూరులో విషాదం ముగ్గురు పిల్లలను చంపి చెట్టుకు ఉరి వేసుకున్న తండ్రి.

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం టంగుటూరు గ్రామంలో అప్పుల బాధతో రవి (35)అనే యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య కుమారులు సాయికిరణ్ (13) మోహిత్ కుమార్ (10) ఉదయ్ కిరణ్ (7) గత కొంతకాలంగా గ్రామంలోని ప్రజల వద్ద ఇతర గ్రామాల ప్రజల వద్ద నుంచి మనీ స్కాం నిర్వహిస్తూ వెయ్యికి 3000 లక్షకు 58 రోజులకు 5 లక్షలు ఇప్పిస్తానంటూ డబ్బులు కట్టించాడు తీరా డబ్బులు రాకపోవడంతో డబ్బులు కట్టిన ప్రజలు ఇంటికి రావడంతో ఏం చేయాలో తోచక ఇంట్లో పిల్లలను చంపి తాను పంట పొలంలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు సంఘటన స్థలానికి చేరుకొని ఏడుస్తూ బిక్కుమంటున్నారు.



సమాచారం అందుకున్న మోకిలా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస-్తున్నారు.



# ఉదయగిరిలో తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలి



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి మండలంలో పండ్ల తోటలు సాగు చేసిన రైతులు తెగుళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఉద్యానవన శాఖ అధికారిని జయ శ్రీ సూచించారు పలు గ్రామాలలో సాగులో ఉన్న బత్తాయి పంటను పరిశీలించారు పంటకు తెగుళ్ల సోకి ఉండటాన్ని గుర్తించి నివారణ చర్యలు సూచించారు ఉద్యానవన శాఖ అధికారులు సూచనలు పాటిస్తూ పంటలు సాగు చేసుకోవాలని ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు

# సంగారెడ్డి: ధరణి దరఖాస్తులను విచారించిన తాసిల్దార్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :ధరణి సమస్యలపై సంగారెడ్డి మండలం ఇస్మాయిల్ ఖాన్ పేట, మరియు పసల్ వారి గ్రామాల్లో తాసిల్దార్ దేవదాస్ సోమవారం విచారణ చేశారు. ధరణి దరఖాస్తులను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఆయన చెప్పారు పెండింగ్ దరఖాస్తులు అన్నింటిని పరిష్కరించాలని తెలిపారు. సంగారెడ్డి తాసిల్దార్ ఇంటర్ వింటర్ తాసిల్దార్ దేవదాస్ సీనియర్ అసిస్టెంట్ రోహిత్ ఉన్నారు.

# దళితులను మోసం చేసిన ఈ ప్రభుత్వానికి పతనం తప్పదు

**టిడిపి దళిత నాయకులు సోమవరపు హజరత్.**

చేజర్ల మార్చి 04 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి)మండల కేంద్రమైన చేజర్ల గ్రామపంచాయతీలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వ వైఖరినీచేజర్ల మండల టిడిపి దళిత నాయకులు సోమవరపు హజరత్ ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైకాపా ప్రభుత్వం దళితులకు మేనమామగా అండగా ఉంటా అని నమ్మపలికి దళితుల ఓట్లతో గద్దెనెక్కినా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం ఎలాంటి పథకాలు ప్రవేశపెట్టి వారిని ఆదుకున్నరోతెలపాలని దళితుల హక్కులపై ప్రశ్నించిన వారిపైదాడులు అక్రమ కేసులు బనాయిస్తూ వారి అభివృద్ధిని మరచి వారిని భయభ్రాంతులకు గురి చేశారని ఈ ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెబుతామని రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వనికి ఓటమి తప్పదని మాట్లాడారు. అలాగే గత టిడిపి ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు దళితుల అభివృద్ధి కోసం 27 సంక్షేమ పథకాలను అభివృద్ధి పథంలో నడిపించి దళితుల అభివృద్ధి కోసం కృషి చేశారనిగతంలో ఎస్సీ కాలనీలకు సి.సి రోడ్ వేయడం వారి



అభివృద్ధి కోసం సబ్సిడీ రుణాలు 100000రూపాయలు యూనిట్ కి 60 వేల రూపాయలు సబ్సిడీ అందించడం ఉచిత విద్యుత్ ఇవ్వడం ఇలాంటి అనేకసంక్షేమ పథకాలను ఇవ్వడం జరిగింది అని ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జయరామయ్య, వెంకట కృష్ణయ్య, తిరుపతయ్య, మల్లికార్జున్, బాబు, రామ్ చరణ్, కిరణ్ కుమార్, రామయ్య మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోలంపేట వెంకన్న స్వామి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణం

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :కంది మండలం కోలంపేట గ్రామ శివారులో వెలసిన శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు సోమవారం అంకురార్పణం జరిగింది. నేటి నుండి మొదలుకొని ఆరవ తేదీ వరకు జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఇవాళ మహాగణపతి పూజ, పుణ్యాహవాచనం, సర్వతోభద్ర మండలారాధన ఉదయ దేవేరులతో స్వామివారికి అభిషేకాలు విశేష పూజలను నిర్వహించారు.



# మహాశివరాత్రి కి ఏర్పాట్లు ఘనంగా నిర్వహించాలి మున్సిపల్ కమిషనర్ కు వినతి

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:మహాశివరాత్రిని పురస్కరించుకుని గోదావరిఖని గోదావరి తీరంలో ఏర్పాట్లు చేయుట గురించి విన్నపము పై విషయాన్ని పురస్కరించుకుని తమరికి మనవి చేయునది ఏమనగా మహా శివరాత్రి పర్వదినానికి కేవలం 4 రోజులే సమయం ఉన్నది. అయినా కూడా గోదావరిఖని గోదావరి తీరంలో పెద్ద ఎత్తున భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు వస్తారు. గోదావరినదిలో పుష్కరఘాట్, ఇన్టేక్ వెల్ ప్రాంతాకు పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తారు. వారికి ఇబ్బందులు, అంటు వ్యాధులు ప్రబలకుండా గోదావరినదిలో చెత్తాచెదారం తొలగించడంతో పాటు ఒడ్డున, ఆ దారుల వెంట పారిశుధ్య నిర్వహణతో గోదావరి వద్ద భక్తులు వేసవి దృష్ట్యా ఎండలో వేచి ఉండేలా కాకుండా నీడ కల్పించేందుకు టెంట్లు వేయాల్సిన అవసరం ఉన్నది. దీనికి గోదావరినది ఒడ్డున పుణ్యస్నానాలు ఆచరించిన మహిళలు దుస్తులు మార్చుకోవడానికి గదులు ఏర్పాటు చేయడంతో పాటు షవర్లు ఏర్పాటు చేయాలి. తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి. పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారు కావున అక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి సౌకర్యం, తగినంత మంది లైఫ్ సేవర్స్ మరియు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది కావున మా యందు దయతలచి మహాశివరాత్రికి గోదావరి



పరిసర ప్రాంతాలను శుభ్రం చేసి భక్తులకు. ఈ ప్రాంతం సౌకర్యవంతంగా మార్చగలరని సవినయముగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నగర కార్యదర్శి మ్యాడగోని రవీందర్, సహ కార్యదర్శి కొండపర్తి లింగన్న సంపత్, నగరబజరంగ్దళ్ సంయోజక్ దిగంబర్ సహసంయోజక్ అరవింద్, ఆరెల్లి జలంధర్, చక్రపాణి, బాలు అనిల్ కిరణ్, సురేష్, కార్తీక్, దుబాసి తిరుపతి, విశ్వహిందూ పరిషత్ బజరంగ్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో మోడీ పర్యటన

వాస్తవ తెలంగాణ న్యూస్ : మార్చి 5న సంగారెడ్డి జిల్లాలో పర్యటించనున్నారు ప్రధాని మోడీ. ప్రధాని మోడీ పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లు అన్ని చక చక సాగుతున్నాయి. ఉదయం 10:30 నిమిషాలకు సంగారెడ్డి జిల్లా పటేల్ గూడకి చేరుకుంటారు ప్రధాని మోడీ. సంగారెడ్డి జిల్లా వేదికగా రూ. 9,021 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలను వర్చువల్ గా ప్రారంభిస్తారు. సంగారెడ్డి లో రూ. 1,409 కోట్లతో నిర్మించిన %చీఎ%-161 నాందేడ్ అఖోలా నేషనల్ హైవేని జాతికి అంకితం చేయనున్నరు. అలాగే సంగారెడ్డి క్రాస్ రోడ్డు నుంచి మదీనగూడ వరకు రూ. 1,298 కోట్లతో %చీఎ%-65ని ఆరు లేన్లుగా విస్తరించే పనులకు ప్రధాని శంకుస్థాపన చేస్తారు.మెదక్ జిల్లాలో రూ. 399 కోట్లతో చేపడుతున్న %చీఎ 765ణ% మెదక్- ఎల్లారెడ్డి హైవే విస్తరణ, రూ. 500 కోట్లతో ఎల్లారెడ్డి- రుద్రూర్ విస్తరణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఇవన్నీ పటేల్ గూడలోనే వర్చువల్ గా చేపడతారు. అనంతరం పటాన్ చెరు లోని పటేల్ గూడలోని %బా=% ఇన్ఫినిటీ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారు. మోడీ పర్యటన నేపథ్యంలో పోలీసులు కూడా గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా 2 వేల మందితో పోలీసులు గస్తీకాస్తున్నారు.



# శివాలయ స్థలం విగ్రహాల నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ కు వినతి

జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా జన్నారం మండలం జిన్నారం గ్రామపంచాయతీ పరిధిలోనీ తాంబేలు గుట్ట పైన నూతనంగా నిర్మాణిస్తున్నటువంటి శ్రీశ్రీశ్రీ జీవనజ్యోతి శివాలయానికి 5 ఎకరాల స్థలం కేటాయించమని సంగారెడ్డి జిల్లా కలెక్టరను కోరిన జిన్నారం గ్రామ పెద్దలు ప్రజలు అలాగే మరియు జిన్నారం గ్రామ అభివృద్ధికి మండల అభివృద్ధికి అహర్నిశలు తమ సేవలను అందించిన కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే దివంగత చిలుముల విట్టల్ రెడ్డి మరియు జిన్నారం మండల మొట్ట మొదటి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దివంగత పడకంటి వెంకటేశం గుప్తా విగ్రహాల ఏర్పాటును జిన్నారం ఎమ్మార్వో కార్యక్రమం కాంపౌండ్ వాల్ ముందు ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేయుటకు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ని అనుమతి కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బీ. భోజి రెడ్డి, ఎల్. సింహా రెడ్డి,వి,రాజి రెడ్డి జిన్నారం మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్, యం, నరసింహారెడ్డి, జి,రంగారెడ్డి బి. మహేందర్ గౌడ్, గ్రామ పెద్దలు తదతరులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో మహిళా ఉద్యోగుల క్రీడా పోటీలు



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీమాణిక్యం:అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంగా సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల మహిళ ఉద్యోగులకు క్రీడా పోటీలను సోమవారం నిర్వహించారు వివిధ శాఖల్లో పని చేసే మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు ఈనెల 8వ తేదీన మహిళా దినోత్సవం సందర్భంగా జరిగే కార్యక్రమంలో బహుమతులు అందజేస్తామని తెలిపారు కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజరాని, జిల్లా పశువు సంవర్ధక శాఖ అధికారి వసంతకుమారి పాల్గొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని పద్మజ రాని తెలిపారు.

# మానవత్వం చాటుకున్న మైత్రీ ఫౌండేషన్ చైర్మన్ చెన్నం శెట్టి ఉదయ్ కుమార్

**– ఆపద సమయంలో గర్భిణీ మహిళలకు అండగా చేయూత**

గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:గుమ్మడిదల మండల కేంద్రానికి చెందిన మైత్రి ఫౌండేషన్ మండల ప్రజలకు ఎప్పటికప్పుడు తమ సేవను అందిస్తూ వస్తుంది. తాజాగా మండల కేంద్రానికి చెందిన గంటంబొట్ల కృష్ణవేణి లక్ష్మణ్ శర్మ ఇంట్లో అద్దెకు నివాసముంటున్న మధ్యప్రదేశ్ కు చెందిన సోనితా ఏడవ నెల గర్భిణీకి గత జనవరి 12వ తేదీన రాత్రి 11 గంటలకు నొప్పులు రావడంతో మైత్రి ఫౌండేషన్ అంబులెన్స్ కొరకు చైర్మన్ చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ ను సంప్రదించారు. కాగా అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో తన సొంత వాహనంలో వారిని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడ వైద్యులు కడుపులోని శిశువు తల తిరిగి ఉందని.. నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాలని తెలిపారు. దీంతో అక్కడి నుండి నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అనంతరం అక్కడి వైద్యుల సైతం తమ నుండి ఇలాంటి ప్రసవం కాదని తెలుపగా హైదరాబాద్ నీలోఫర్ ఆసుపత్రికి తీసుకువెళ్లాల్సిందిగా సూచించారు. దీంతో ఆ సమయంలో 108 అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో మైత్రి ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్ కుమార్ వారికి ప్రైవేట్ అంబులెన్స్ ను ఏర్పాటు చేసి నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం జనవరి 13 నా ఆ మహిళ బాబును ప్రసవించిందని ఆమె భర్త తెలిపినట్లు ఉదయ్ కుమార్




తెలిపారు. కాగా ఈ మార్చ్ మూడవ తేదీన మహిళ బాబుతో కలిసి ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చిన నేపథ్యంలో.. మైత్రి ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్ కుమార్ కుటుంబ సమేతంగా సంబంధిత మహిళ కుటుంబాన్ని కలిసారు. వారికి ఆపద సమయంలో అండగా నిలిచిన అయినను ఆ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు.

# మొన్నప్లే స్కూల్ ఘనంగా సెన్స్ ఫెయిర్ అండ్ ఫుడ్ ఫెస్టివల్





సదాశివ్ పేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి వీరేందర్ :సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో మొన్న ప్లే హై స్కూల్లో సెన్స్ ఫెయిర్ ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు చింత సాయినాథ్ ఎంఈఓ అంజయ్య సంగారెడ్డి నరసింహులు యువజన సంఘం కార్యదర్శి వేణుగోపాల్ ప్రిన్సిపాల్ రత్నకుమారి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యాపీఠంలో సౌందర్యలహరి పారాయణం

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా సంగారెడ్డి మండలం పసలవాదిలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో మహిళలు శివనాందలారి సౌందర్యలహరి పారాయణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. అనంతరం విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి వైదిక పర్యవేక్షణలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగాయి. ఇలాంటి పూజలకు స్త్రీలు పారాయణ కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళలు హాజరైనారని తెలిపారు.



